## వృద్ధులు, దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపేందుకు

**సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 01 :** వృద్ధులు, దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి సామా జిక పింఛన్లను వారి ఇంటి వద్దకే అందిస్తున్నార ని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని రాజు చెరువు ప్రాంతంలో వృద్ధులు, దివ్యాంగులకు అందించే సామాజిక పింఛన్లను నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా నగర మేయ ర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నిక లలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయ లు చొప్పున పింఛన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, పేద ప్రజల అద్భుతయానికి నిరంతరం పాటుపడు తుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# సింహగిరి ప్రదక్షిణ భక్తులు నడిచే 32 కి.మీ. ఏర్పాట్లు పక్కగా ఉండాలి








- భక్తులు నడిచే 32 కి.మీ. పరిధిలో విరివిగా లైట్లు, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు
- ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున 132 పాయింట్లలో తాగునీటి సదుపాయం
- భక్తులకు సమాచారం తెలిసేలా సూచిక బోర్డులు, విశ్రాంతి కోసం 13 చోట్ల హోల్టింగ్ పాయింట్లు
- అప్పూఘర్ స్నాన ఘట్టం వద్ద గజ ఈతగాళ్లు, బోట్లు, హైమాస్ లైట్ల ఏర్పాటు
- సీపీ, జేసీలతో కలిసి వివిధ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 01** :శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జులై 09, 10వ తేదీల్లో నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌక ర్యం తలెత్తకుండా చూడాలన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవా రం సాయంత్రం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ, దేవస్థానం, ఇతర శాఖల అధికారు లతో ఆయన సమీక్షించారు. పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేసి దిశానిర్దేశం చేశారు.

జులై 09వ తేదీ తెల్లవారు ఝాము నుంచి 10 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, రద్దీ ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, 400 మరుగు దొడ్లు, పారిశుధ్యంతో పాటు రద్దీ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసి అధికా రులను ఆదేశించారు. అవసరమైన అంబులె న్సులు, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల ని, అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో పాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎం లేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికా రులను ఆదేశించారు. భక్తులు ప్రదక్షిణ చేసే ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరా యంగా విద్యుత్ సరఫరా ఉండాలని, అవసర మైన మేరకు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.

అప్పూఘర్ వద్ద భక్తులు స్నానాలు చే సమ యంలో ఏ విధమైన నీటి ప్రమాదాలు జరగకుం డా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పా లని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాల ని, సముద్ర తీరంలో బోట్లను ఏర్పాటు చేయాల ని మత్స్యశాఖ అధికారులకు చెప్పారు. ముం దు జాగ్రత్త చర్యగా 09, 10వ తేదీల్లో మద్యం షాపులను మూయించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన బస్సులను నడపాలని ఆర్.టి.సి. అధికారులకు సూచించారు. స్వామివారి కొండపై అగ్నిమాపక యంత్రం, ఫైర్ నియంత్రిక పరికరాలతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మరుగుదొ డ్లతో పాటు రహదారిలో ఉండే పాఠశాలలు, కళ్యాణ మండపాల్లోని మరుగుదొడ్లను వినియోగించుటకు చర్యలు తీసుకోవాలని, భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా హోల్టింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. సమాచార శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది, ఇతర లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు కమాండ్ కంట్రోల్ వద్ద ఉండాలని సూచించారు. ఛైల్డ్ కేరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నా రు. చెట్ల కొమ్మలను తొలగించాలని, విద్యుత్ తీగలు వేలాడకుండా చూడాలని, గిరి ప్రదక్షిణ జరిగే దారిలో వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో సహాయం కొరకు యాప్ అనుకోని రీతిలో ఎవరికైనా అత్యవసర వైద్య సేవలు, గానీ ఇతర సేవలు గానీ అవసరమైతే ప్రత్యేక యాప్ ద్వారా సాయం అందించేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు. అలాగే ట్రాఫిక్ మేనేజ్మెంట్ కు సంబంధించి అస్త్రం యాప్ ద్వారా సాయం పొందవచ్చని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. సీసీ కెమెరాలు పెట్టాలని, లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వాలని సీపీ సూచించారు. తొక్కిసలాటకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సహకారం అందించాలన్నారు. పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, హనుమంతువాక, ఇసుకతోట జంక్షన్ల వద్ద తాత్కాలిక వంతెనలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంబులెన్సు లు, నీటి ట్యాంకులు సులభంగా మూవ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించగా... ముందస్తు సమాచారం అందించినట్లయితే చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు. స్వచ్ఛంద సంస్థల వారు ఏర్పాటు చేసే కౌంటర్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈఓ త్రినాధరావు, డీఆర్వో భవానీ శంకర్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణ మూర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, రెవెన్యూ, దేవస్థానం, జీవిఎంసీ, పోలీస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొండిగడ్డలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని మొండిగడ్డ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి టి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం "పొలం పిలుస్తుంది" అనే ప్రత్యేక వ్యవసాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యాపురెడ్డి (ప్రిన్సిపల్ సైంటిస్ట్),డాక్టర్ సందీప్ (సేద్య విభాగం శాస్త్రవేత్త), మరియు డాక్టర్ వెంకటేష్ పాల్గొని రైతులకు వివిధ రకాల ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు భూ సంరక్షణ, నీటి పొదుపు, మెరుగైన విత్తనాల ఎంపిక, మరియు పురుగుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కీలకమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సచివాలయం సిబ్బంది, ఎంపీఈవో, జయ, తదితర అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించడమైంది. అలాగే, పంట రుణాల కోసం రైతు సేవా కేంద్రాలను సంప్రదించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుసూదన్ రావు, నాయకులు హరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించండి



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూలై 1:** ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు జరిగి 6 నెలలు గడిచినా మ్యుటేషన్లు పరిష్కరించ లేదని తాహాశీల్దారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడికాన్ఫరెన్సు హాలు నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో పిజి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మ్యుటేషన్లు, భూముల రీసర్వే, రెవెన్యూ సమస్య పరిష్కారంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 368 రెవెన్యూ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందిండం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎపి సేవా సర్వీసెస్ వెబ్సైట్లో నేటికి పరిష్కరించవలసిన ఫిర్యాదులు ఎన్ని ఉన్నాయని ఆరాతీసారు. పిజి ఆర్ ఎన్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహాశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేసి ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. మూడు విజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. రీ సర్వే వేగంగా జరిపించాలని ఆదేశించారు.

**వర్షాలకు ప్రజలు అప్రమత్తం**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటాలన్నారు. మట్టి ఇళ్లు, కచ్చా ఇళ్లలో ఉన్న వారిని పక్కా గృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాజ్ వేలను గుర్తించి నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్ వేలు వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాటర్స్ పాల్స్కు పర్యాటకులకు మధ్యాహ్నం నుండి పర్యాటకులను అనుమతించ కూడదని తాహాశీల్దారులకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహాశీల్దారులపైనే ఉందన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. 13 నోటిఫికేషన్ జారీ సమస్యలు, సాంకేతిక సమస్యలుంటే సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. పెదబయలు, జి.మాడుగల మారేడు మిల్లి మండలాల్లో రీ సర్వే, 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పి జి ఆర్ ఎస్లో చూపించాలని స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చెప్పారు. అర్జీదారులతో రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన ఫిర్యాదులపై విఆర్ఓలతో సమీక్షించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మావతి, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, 22 మండలాల తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఆసుపత్రిలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం.

**చింతపల్లి పెన్ పవర్ జూలై1:**చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్. ఇందిరా ప్రియాంక ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులందరూ రోగులకు అందుబాటులో ఉంటూ, సేవలను అందించడం జరుగుతుందన్నారు. వైద్యులను రోగులు దేవునిల చూస్తారని అటువంటి ఉన్నతమైన వృత్తిలో ఉంటూ గిరి ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్. నీలవేణి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ వాసవి, జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీలత, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్, సీనియర్ వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ రుక్మిణి ,డాక్టర్ లావణ్య ,డాక్టర్ భారతి డెంటల్ డాక్టర్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలంటున్న ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

**అనంతగిరి జూలై 1. పెన్ పవర్** అనంతగిరి మండలంలో పెదకోట పంచాయతీలో అదానీ కంపెనీ హైడ్రో పవర్ ప్రాజెక్టు కు స్థానిక ఆదివాసీల, పీసా గ్రామసభకు సంప్రదించకుండా ఏకపక్షంగా అనుమతులు ఇస్తూ జీ.ఓ నెంబర్ 51 ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని, దీన్ని తక్షణమే రద్దు చేయాలనీ దీన్నీ ఆదివాసీ గిరిజన సంఘం రద్దు చేయాలంటూ డిమాండ్ చేస్తుందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన విలేకర్ల సమక్షం లో మాట్లాడారు.

జీవోలో పెదకోట ప్రాజెక్టు కెపాసిటీ 1,800 మెగా వాట్స్ కు పెంచడమే కాకుండా, స్థానిక వాగు నుంచి 16.54 ఎంసీఎం నీటిని తరలించడానికి కూడా అనుమతి ఇచ్చిందని పెదకోట ప్రాంతం, రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ క్రింద నోటిఫై చేయబడిన ప్రాంతమని,

షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం ఆదివాసీలకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష అనుమతులు జారీ చేసిందని కేంద్ర ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలు,1/70 చట్టం , పీసా, అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘించడం అవుతుందని ప్రభుత్వం స్థానిక ఆదివాసీ గ్రామసభల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రభుత్వం అటువంటి అనుమతి తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 51 (ఎనర్జీ) తేదీ 30-6-2025 చట్టపరంగా చెల్లదని ఆ ప్రాంతంలో ఆదివాసీలు, వారి నీటి అవసరాల కోసం, అక్కడి వాగుల మీద ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వాగుల నుంచి 16.547 ఎం సి ఎం నీటిని ప్రాజెక్టు కోసం తరలించడం వల్ల ఆదివాసులకు అపారమైన హాని, ముఖ్యంగా వారి మానవ హక్కులకు భంగం కలుగుతుందని ముందున్న ప్రభుత్వం, ఎటువంటి కాంపిటీటివ్ బిడ్డింగ్ లేకుండా, ఆ ప్రాజెక్టును అదానీ కంపెనీకి సమర్పించడం ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకించారని సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం అటువంటి నిర్ణయం (ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్) చట్టాన్ని ఆకర్షించగలదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహం పలకడం దారుణమని గత వైసీపీ ప్రభుత్వం ఆదాని కార్పొరేట్ కంపెనీతో ఒప్పందం చేసుకుందని, నాడు అటువంటి నిర్ణయాలను ప్రజలు ప్రశ్నించారని ఆ నిర్ణయాన్ని ఇప్పుడున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పునపరిశీలించకుండా, అదే అదానీ కంపెనీకి తిరిగి కట్టబెట్టడం దారుణమని, గత వైసీపీ ప్రభుత్వానికి నేటి చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి తేడా లేదనీ, అడుగుల్లో మడుగులు ఒత్తుతూ కూటమి పాలన ఉందని ప్రభుత్వం తక్షణం జీవో 51 (ఎనర్జీ) 30-6-2025 ను వెనక్కి తీసుకుని, ప్రాజెక్టును రద్దు చేయాలనీ లేని పక్షంలో ఆదివాసీ ఉద్యమం ఉదృతం చేస్తామని ఆయనన్నారు.



## ఏపీ టూరిజం ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించు కోవాలంటున్న అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు



**అనంత గిరి జూలై 1. పెన్ పవర్** మంగళవారం సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్యా ఆద్వర్యంలో అనంతగిరి హరిత రిషార్ట్ కార్మికులతో కలిసి నిరసన చేశారు ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ టూరిజం రిషార్ట్స్ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చె ఆలోచన విరమించుకోవాలని గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం ఉల్లంఘించి ఏ విధంగా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తారని వీరు ప్రశ్నించారు. భవిష్యత్తులో కార్మికులు అందరూ కలిసి కట్టుగా పోరాటానికి సిద్ధం కావాలని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఏపీ టూరిజం ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చె ఆలోచన విరమించుకోవాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులను వీరు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు టూరిజం యూనియన్ నాయకులు దోనేరి విజయకుమార్, సిఐటియు నాయకులు దీసరి బుద్దరాజు, గిరిజన సంఘం నాయకులు పాంగి మద్దు టూరిజం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీష్టి స్కూల్లో ఘనంగా డాక్టర్ల దినోత్సవం వేడుకలు



**గాజువాక పెన్ పవర్ జూలై 01:**విశాఖపట్నం, ఉక్కునగరం లోని శ్రీష్టి వరల్డ్ స్కూల్ జూలై 1, 2025న డాక్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. డాక్టర్ల సేవలకు గౌరవం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కృతజ్ఞత భావనను పెంపొందించడంతో పాటు, ఆరోగ్య సంరక్షణ వృత్తిలో డాక్టర్ల పాత్రను గుర్తు చేసింది ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ పి. సుశీలా రాణి ఒక ప్రభావవంతమైన సందేశాన్ని అందిస్తూ, సమాజ ఆరోగ్యానికి డాక్టర్ల చేస్తున్న సేవలను గుర్తించి, పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు.

డాక్టర్గా తన కెరీర్ ను ప్రారంభించి, ప్రస్తుతం కేర్ అండ్ గ్రో సంస్థ సీఈఓగా ఉన్న మేఘన కంభం కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆమె భారతదేశంలో తొలిసారిగా ఎర్లీ చైల్డ్హుడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించిన వ్యక్తి గుర్తింపబడ్డారని అన్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, 15 మంది విద్యార్థులు , ఉపాధ్యాయులు కలిసి విశాఖపట్నం జనరల్ హాస్పిటల్ను సందర్శించారు డాక్టర్ల సేవలను గుర్తించి, వారికి కృతజ్ఞత తెలుపడానికి ఇది ఒక విలక్షణమైన అవకాశం అయింది. ఈ సందర్శనలో విద్యార్థులు డాక్టర్లకు తమ అభినందనలు తెలియజేశారు. డాక్టర్లు కూడా పిల్లలకు శారీరక చురుకుదనం పాటించాలని, మొబైల్ వాడకాన్ని తగ్గించాలని ముఖ్యమైన ఆరోగ్య సలహాలు ఇచ్చారు.

పాఠశాలలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన గ్రీటింగ్ కార్డులను ,తమ కుటుంబ డాక్టర్లకు అందజేసి కృతజ్ఞతను తెలిపారు . ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆరోగ్య రంగం పట్ల అవగాహన పెంచడమే కాకుండా, సేవా భావం యొక్క విశిష్టతను తెలియజేశారు.

## వార్డు అభివృద్ధి పనులపై పల్లా, జీవీఎంసీ కమిషనర్ వినతి



**గాజువాక పెన్ పవర్, జూలై 01:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ . రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు తో కలిసి వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ 87 వ వార్డు లో అభివృద్ధికి నోచుకోని వడ్లపూడి బస్ స్టాప్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు పుట్పటుతో కూడిన ప్రధాన రోడ్డు. ,వడ్లపూడి జంక్షన్ నుండి కూర్మన్నపాలెం జంక్షన్ వరకు ఉన్న మెయిన్ డ్రైన్ ,గౌరవిది జంక్షన్ నుంచి పాతకూర్మన్నపాలెం జంక్షన్ వరకు ఫుట్పాత్తో కలిగిన బీటీ రోడ్డు 4 గాంధీ బొమ్మ జంక్షన్ నుండి బర్రెల గ్రౌండ్ వరకు సెంట్రల్ లైటింగ్ కూడికన్న బీటీ , గాంధీ బొమ్మ జంక్షన్ నుండి కాలింగా విది చివరి వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బిటీ రోడ్డు 6 వడ్లపూడి పెట్రోల్ బంక్ పక్కనుండి లక్ష్మీపురం మీదగా పాతకో అనుమాన పాలెం ముస్తఫా జంక్షన్ వరకు మెయిన్ రోడ్లు అన్నిటి మీద గతంలో శాసనసభ్యుడు , రాష్ట్ర అధ్యక్షుడు అల్లా శ్రీనివాసరావు 2024 సంవత్సరం ఫిబ్రవరి నెల 16 తేదిన అభివృద్ధిపై మాజీ కమిషనర్ సంపత్ కుమార్ కి లెటర్ రూపేనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ,ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి చెందకుపోవడం వల్ల మరల నూతన కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, స్పందించిన కమిషనర్ వడ్లపూడి బస్ స్టాప్ నుండి గాంధీబొమ్మ జంక్షన్ వరకు త్వరలోనే ఫుట్పాత్తో కూడినటువంటి రోడ్డు నిర్మాణమునకు అంగీకరించడం జరిగిందని వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ తెలిపారు.

## పండుగల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి



**గాజువాక పెన్ పవర్ , జూలై01 :** మహా విశాఖ నగరపాలక సంస్థ 73వ వార్డు పరిధి గొంతినవాని పాలెంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు చేతుల మీదుగా వృద్ధాప్య మరియు దివ్యంగుల పెన్షన్లను లబ్ది దారులకుఅందచేశారు , ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని చివరి లబ్ది దారుడి వరకు సంక్షేమం అందేలా కృషి చేస్తానని, రాష్ట్రానికి ముఖ్యముగా విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా , వాణిజ్య రాజధానిగా తీర్చదిద్దబోతున్నామని తెలిపారు ,రాబోవు రోజుల్లో ఎన్నికల హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేసారు ,ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ జోనల్ కమిషనర్ శేషాద్రి , టీడీపీ గాజువాక సమానవ్యకర్త ప్రసాదుల శ్రీనివాస్ , 73వ వార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బలగ బాలు నాయుడు , 73వ వార్డు జనసేన అధ్యక్షులు రౌతు గోవింద్ ,73వ వార్డు టీడీపీ అధ్యక్ష కార్యదర్శిలు సింగూరు అనంత్ , నంబరు దేవుడు , 73వార్డు వైస్ ప్రెసిడెంట్ కురందాస్ కృష్ణ , సీనియర్ నాయకులూ పచ్చికోరు అప్పారావు ,జనసేన చిరంజీవి , టీడీపీ బూత్ ఇంచార్జిలు పంపన శ్రీనివాస్ , ఎం రాణి , కొలగాని శ్రీను , లక్ష్మి నారాయణ , జ్యోతి , ప్రమీల , సోమి నాయుడు, వార్డు నాయకులూ సత్యప్రియ శివ , నెహ్రూ , గాంధీ , సంతోషి , మరియు గొంతినవాని పాలెం గ్రామా పెద్దలు , కూటమి నాయకులూ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## లోకుల గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించిన బీజేపీ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూలై 1:**అల్లూరి సీతారామ రాజు జిల్లాలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ లోకుల గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గూడెంకొత్తవీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, మండల అధ్యక్షులు కాకురి శేఖర్ నేతృత్వంలో పేద మహిళలకు, వృద్ధులకు వస్త్రదానం (చీరలు, దుప్పట్లు) చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, "మన్యంలో మహానేతగా పేరుగాంచిన లోకుల గాంధీ , విదేశాల్లో ఉన్నత ఉద్యోగం వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావడం గొప్ప విషయం. అలాంటి నాయకుడు నేడు మన మధ్య లేకపోవడం బాధాకరం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రీమల పాల్, నడిగట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





- నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
- కనీస వేతనం 26వేలు చెల్లించాని డిమాండ్.
- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 01.**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక కార్మికసమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్, సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆశ వర్కర్లకు పిలుపునిచ్చారు. మండలంలో గల జోలపుట్టు పంచాయితీ, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్లతో, సిహెచ్ డబ్ల్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై 9 తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనే డిమాండ్ తో చేపట్టిన కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లకు 26వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశలుగా మార్చాలని ఒప్పందం జీవో విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేటీకరణలు ఆపాలని, ప్రజా సంపదను కాపాడాలని, కార్మికులకు 10 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె నేపథ్యంలో లబ్బూరు పిహెచ్సి వైద్యాధికారి శ్యాంప్రసాద్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కిముడు శాంతమ్మ, దొర జెమా, సీసా జయసుధ, కొచ్చే సుభద్ర, సిహెచ్ జాన్ మొత్తి, బుల్లమ్మ, కొండమ్మ, ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులబీరులో విద్యార్థులకు యూనిఫామ్స్, బ్యాగ్ లు పంపిణీ చేసిన సర్పంచ్ పోర్తిమ

- విద్యార్థిని విద్యార్థులు యూనిఫామ్, బూట్లు ధరించి క్రమం తప్పకుండా బడికి రావాలి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 01.**మండలంలో గల జర్జుల పంచాయితీ కులబీరు ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్థానిక సర్పంచ్ డి పోర్తిమ, ఎంపీటీసీ వి విజయలక్ష్మి స్కూల్ బ్యాగ్ లు, యూనిఫామ్స్, బూట్లు మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోర్తిమ్మ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు బడికి యూనిఫామ్ బూట్లు ధరించి క్రమశిక్షణగా ప్రతిరోజు బడికి రావాలన్నారు. ఉపాధ్యాయులు నేర్పించే మంచి విద్యాబుద్ధులు విద్యను శ్రద్ధగా అభ్యసించి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని త్రాగునీటిగా అందించలన్నారు. భోజనం మెనూ ప్రకారంగా అందించాలన్నారు. మోడల్ పాఠశాలగా పేరు ప్రఖ్యాతలుగా తీసుకొచ్చిన పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో సుమారుగా 60 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి ప్రతిరోజు పాఠశాలకు పంపే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ జి జలంధర్, ప్రధానోపాధ్యాయులు సబడ బాలన్న, ఉపాధ్యాయులు కే కామేశ్వరరావు, ఎస్ మాలయ్య, వంతినిభ నూకాలమ్మలతో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 1:-** చింతపల్లి మండల కేంద్రంలో పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర జన్మదిన వేడుకలనువైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాడేరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు మరియు జిల్లా పరిషత్ చైర్మన్ వారి సహకారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధిని ఆకాంక్షించి ముందుకు వెళుతున్న నాయకులు అని వారు కొనియాడారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిందాడ అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జల్లి హలియా రాణి, మాజీ ఎంపీపీ మచ్చుమ్మ, వార్డు సభ్యుడు బండారు నాయుడు ఎర్రంశెట్టి వెంకటేశ్వరమ్మ వసపరి వెంకటలక్ష్మి రాణి సోషల్ మీడియా కన్వీనర్ పెదపూడి మధు ధారబాబు నరేష్ కావడం ఈశ్వరరావు మరియు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం కేకు కట్ చేశారు.



# శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,



యు. ఎఫ్. ఐ. డి. సి. చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మరియు కుటుంబం సభ్యులు



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జులై 01 :** విశాఖపట్నం కొత్త రోడ్డు లో వామనావతారంలో కొలువైన సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామిని మంగళవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు యు. ఎఫ్. ఐ. డి. సి. చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, కుటుంబ సభ్యులు పీలా కృష్ణ అప్పారావు కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. శ్రీ జగన్నాథ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి టి. రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు మేయర్ కుటుంబ సభ్యులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు నగరాభి వృద్ధి తో పాటు నగర ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని ఆ జగన్నాథ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీలా కుటుంబ సభ్యులతో పాటు కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దయ వలన కూటమి ప్రభుత్వం ఏర్పడింది

- ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు అమలు చేసింది
- జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జులై 01 :** ప్రజల దయ వలన కూటమి ప్రభుత్వం ఏర్పడింది ఏడాదిలో ఎన్నో హామీలు అమలు చేశాం అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు . మంగళవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల బాబ్జి మాట్లాడుతూ రేపటినుండి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహిస్తాం యాప్ లో ప్రజల అభిప్రాయాలను నమోదు చేస్తాం అని చెప్పారు ఇప్పటికే అమలు చేసిన పథకాలు, ఇంకా రానున్న రోజుల్లో అమలు చేయనున్న పథకాలు కూడా వివరించడం జరుగుతుందని అన్నారు పోలవరం ప్రాజెక్టును 2027 పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం .ఇచ్చిన మాట ప్రకారం సామాజిక భద్రత పెన్షన్లు పెంచాము.అనకాపల్లి జిల్లా లో మిట్టల్ స్టీల్ ప్లాంట్ వస్తుంది విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటాం అని అన్నారు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశాము. దీపం మూడో సిలెండర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం అని చెప్పారు వచ్చే ఏడాది లోపు భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి అవుతుంది. వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను పట్టించుకోవలసిన అవసరం లేదు అని వ్యంగ్యంగా అన్నారు.వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి వైసీపీకి 5 ఏళ్లు పడితే మే ము అధికారం చేపట్టిన వెంటనే వెయ్యి పెంచి 4 వేలు ఇస్తున్నాము అని ఎద్దేవా చేశారు.కూటమి సంక్షేమ పథకాలను, ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రజలు ఛీ కొట్టిన వైసిపి నేతలకు లేదు అని అన్నారు .

ఈ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో హైవోల్టేజ్ విద్యుత్ సమస్య

- కంప్యూటర్లు, టీవీలు, జెరాక్స్ మిషన్లు, ఫ్రిడ్జ్ లు కాలిపోయి లక్షల్లో నష్టం.
- విద్యుత్ శాఖ అధికారులు హైవోల్టేజ్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 01.** మండల కేంద్రంలో గత వారం రోజులుగా హైవోల్టేజ్ విద్యుత్ సమస్యతో ఎలక్ట్రానిక్ వస్తువులు, సిపియుడెస్క్ టాప్, జెరాక్స్ మిషన్లు, టీవీలు, ఫ్రిడ్జ్ లు, కంప్యూటర్లలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి కాలిపోయి లక్షల రూపాయలు నష్టపోతున్నామని మండల కేంద్ర వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా విద్యుత్ రావటం పోవటంతో పాటు ఒక్కొక్కసారి హై వోల్టేజ్ రావడంతో జెరాక్స్ షాపుల్లో కంప్యూటర్ సామగ్రిలు హఠాత్తుగా పొగలు వచ్చి పాడైపోతున్నాయని లబోదిబో మంటున్నారు. మూడు నెలలో ఒకసారి జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నప్పటికీ విద్యుత్ సమస్య తీవ్రంగానే ఉందని మండల కేంద్రంలో గల వినియోగదారులు, గృహస్తులు, జిరాక్స్ షాపుయజమానులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి హై వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలని, లక్షల్లో కొనుగోలు చేసిన ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోతుండటంతో తీవ్ర నష్టపోతున్నామని పలువురు పేర్కొంటున్నారు.

# ఘనంగా డాక్టర్ వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 1:** జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్. వంపూరు గంగులయ్య యొక్క జన్మదిన వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జనసేన కార్యాలయంలో వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు తెలియజేయడం, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %-% పార్టీ ఆవిర్భావం నుండి నిబద్ధత, క్రమశిక్షణతో సేవలందించిన డాక్టర్ గంగులయ్య పార్టీ అధిష్ఠానానికి విశేషంగా నచ్చిన నాయకుడని ప్రశంసించారు.పాడేరు అసెంబ్లీ టికెట్ పొందే అవకాశాలు చేజారినప్పటికీ, ఆయనలో అసలు ఆసక్తి తగ్గలేదని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు.తన వృత్తితో పాటు, అనేక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన గిరిజన నేతగా గంగులయ్య పార్టీ శ్రేణుల్లో విశేష గౌరవాన్ని పొందారు.ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులకు గంగులయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న అభిమానానికి, ఇలాంటి కుటుంబాన్ని అందించిన జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీకి చెందిన మర్రి, మనోహర్, వంతల పరమేశ్ డాక్టర్ గంగులయ్య చేతుల మీదుగా జనసేన పార్టీలో చేరారు. పార్టీలో కొత్తగా చేరిన వారిని శాలువాలతో సన్మానించి, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మార్గనిర్దేశనం చేశారు.ఈ వేడుకలో విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిల్లంగి పద్మ,విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గొర్లె వీర వెంకట్,కొర్ర కమల్ హాసన్,అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత,పాడేరు మండల అధ్యక్షులునందోలి మురళీ కృష్ణ,ఉపాధ్యక్షులుసీసాల భూపాల్,ఐటీ ఇంచార్జ్ సాలెబు అశోక్,ఐటీ టీమ్ కోఆర్డినేటర్ సీ.హెచ్. అనిల్ కుమార్,పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నాగేష్, జీకే వీధి జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు,నాయకులు మాసాడి భీమన్న, వంపూరు సురేష్, లంకెల పవన్ తేజ్ రంపచోడవరం వీరమహిళలు పివర లక్ష్మి, కృష్ణవేణి సీనియర్ నాయకులు సీతయ్య, బి. త్రిమూర్తులు చింతపల్లి మండలం నుండి సుర్ల వీరేంద్ర, జయదేవ్, శ్రీను, చిన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ జన్మదిన వేడుకలు పాడేరు నియోజకవర్గంలో జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. పార్టీలో ఈ విధమైన సంఘటనలు నాయకత్వానికి మరియు కార్యకర్తలకు మధ్య ఉన్న బంధాన్ని మరింత బలపరుస్తున్నాయి.

# వైఎస్ జగన్ కు చిత్రపటాన్ని అందజేసిన దొడ్డి కిరణ్



**విజయవాడ, పెన్ పవర్, జూలై 1 :** తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ని కలిసి, బ్లడ్ ఆర్ట్ తో చిత్రపటాన్ని రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసిన, అందజేశారు విశాఖజిల్లా యూత్ ప్రెసిడెంట్ చందు యాదవ్ స్టేట్ యువజన వాదం మెంబర్స్ కార్పొరేటర్ ఇమ్రాన్, శైలేష్ ,సౌత్ వైఎస్సీపీ యూత్ ప్రెసిడెంట్ రవితేజ, వెస్ట్ వైఎస్సీపీ యూత్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి కిరణ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన గంటా



**ఆనందపురం, పెన్ పవర్ జులై 01. :** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనంద పురం మండలం గంభీరంలోనూ, పద్మనాభం మండలం పాండ్రంగిలోనూ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల 1 వ తేదీ నాడు ఇంటి వద్దకే కూటమి ప్రభుత్వం పెన్షన్ అందిస్తుండడం పట్ల లబ్ధిదా రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న ప్పటికీ.. రాష్ట్రంలో 65.31 లక్షల మందికి రూ. 4,408 కోట్ల పెన్షన్ అందజేస్తున్నామని తెలి పారు. సంక్షేమానికి నాంది పలికిన ఎన్టీఆర్ బాటలోనే పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తాన్ని పెన్షన్ గా అందించడం లేదని చెప్పారు. అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వడా నికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రేషన్ కార్డుల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందు లను పాండ్రంగిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురా గా, పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎం.పి.డి.ఓ. ఎం. విజయ్ కుమార్, పార్టీ నాయకులు తాత్రాజు అప్పారావు, ఈశ్వరరావు, అప్పల రాము, చందక అప్పలరాజు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురిమిన లీలావతి, రామరాజు, మొకర అప్పలనాయు డు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ నిర్మల కుమారి ఉద్యోగ విరమణ.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బాలరాజు సన్మానం



**చింతపల్లి పెన్ పవర్ జులై 1:-** చింతపల్లి మండలంచౌడుపల్లి గ్రామానికిచెందినకోరాబునిర్మలకుమారిఅంగన్వాడికార్యకర్తగా ఉద్యోగాన్ని ప్రారంభించి అంచలంచలుగా గ్రేడ్ వన్ సూపర్వైజర్ స్థాయికి ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ కోరాబు నిర్మల కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మాజీ శాసనసభ్యుడు కోరాబు వెంకటరత్నం కుమార్తె 1963 లో జన్మించిన నిర్మల కుమారి . పదేళ్ల అంగన్వాడి కార్యకర్త తరువాత 1997లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన ఆమె సూపర్వైజర్ గా 28 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాలలో సేవలు అందించారు. ముందుగా రావికమతం, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ, వడ్డాది మాడుగుల, నర్సీపట్నం, విశాఖపట్నం, అనకాపల్లి తదితరచోట్ల సూపర్వైజర్ గా విధులు నిర్వర్తించిన ఆమె జూన్ 30వ తారీఖున ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దుస్సాలువాతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, ఉద్యోగులతో పాటు ఉద్యోగ విరమణ పొందుతున్న నిర్మల కుమారి కుటుంబ సభ్యులు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

- వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జులై 01 :**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ వైద్యులను ఘనంగా సన్మానించారు. కేజీహెచ్ సూపరింటెంట్ వాణి ,కేజీహెచ్ సి ఎస్ ఆర్ ఎం ఓ హరి కి శాలువా వేసి, బొకే అంద జేసి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివా స్ మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళతో సమా నమని, మానవీయ సేవ కోణంలో నిరంతరం పనిచేస్తారని ఈ సందర్భంగా వారి సేవలు చిరస్మరణీయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సౌత్ నియోజకవర్గ పాయిం ట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి గ, 30 వార్డ్ జనసేన అధ్యక్షురాలు యజ్ఞశ్రీ ,సీనియర్ నాయ కులు శ్రీను పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 1 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి మృతి

**పెన్ పవర్: జి.మాడుగుల.అల్లూరి సీతారామరాజు జిల్లా జులై(1)**

అల్లూరి సీతారామరాజు జిల్లా. జి.మాడుగుల మండలం సారుబయలు గ్రామానికి చెందిన మర్రి లక్ష్మి(13) ఎనిమిదవ తరగతి విద్యార్థిని మంగళవారం ఉదయం విరామ సమయంలో తరగతి గది నుండి బయటకు వెళుతూ అకస్మాత్తుగా కుప్పకూలిపోయిందని ఆమెను వెంటనే ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం పాడేరు హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందని తెలిపారు.

## రిటర్నింగ్ వాల్ ను పరిశీలించిన నగర మేయర్

ఎప్పటిక ప్పుడు పరిశీలించి వాటి మరమ్మత్తు లు చేపట్టేందుకు చర్యలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 01. :** నగరంలో వర్షాలు కురుస్తున్నందున కొండ ప్రాంతాలలోని రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటిక ప్పుడు పరిశీలించి వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 4వ జోన్ 28వ వార్డు లైన్స్ క్లబ్ ఎదురుగా జై సంతోషిమాత కాలనీ లోని కొండవాలు ప్రాంతంలో ఉన్న రిటర్నింగ్ వాల్ నుండి సమీపం లో నున్న అపార్టుమెంట్ పార్కింగు ప్రదేశం లోనికి చిమ్ముతున్న వర్షపు నీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంతాలలో ఉన్న రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని అలాగే జై సంతోషిమాత కాలనీ కొండవాలు ప్రాంతంలో ఉన్నందున అక్కడ ఒక అపార్టుమెంట్ పార్కింగు ప్రాంతం లోనికి రిటైనింగ్ వాల్ వర్షపు నీరు లీకై వస్తున్నందున, ఆ రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని, వర్షపు నీరు వలన అక్కడ వున్న కాలువలు పొంగిపొర్లకుండా వాటికి మరమ్మతులు చేపట్టాలని, కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, భూగర్భ డ్రైనేజీ లోని మురుగు పొంగు పొర్లకుండా ఎప్పటికప్పుడు నాళాలను శుభ్రం చేయాలన్నారు. వర్షాలు విరివిరిగా పడుతున్నందున వర్షపు నీరు నిల్వ ఉన్నందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని అందుకు ఎప్పటికప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా కాలువలను సుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు.
ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, పి.వి.వి. సత్యనారాయణ రాజు, ఇతర అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

విజయనగరం టాస్క్ ఫోర్స్ సిఐ బంగారుపాప





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ విజయనగరం, జులై 01 :**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదే శాలతో జూలై 1న విజయనగరం రూరల్
పోలీసు స్టేషన్ పరిధిలోగల జమ్ము నారాయణ పురం హైస్కూల్లో విజయనగరం టాస్క్ఫోర్స్ సిఐ బంగారుపాప, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సత్యవతి , భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ సంస్థ సహకారంతో జమ్ము నారా యణపురం హైస్కూల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే దుష్పరిణామాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయనగరం టాస్క్ ఫోర్స్ సిఐ బంగారుపాప మాట్లాడుతూ యువత మత్తు పదార్ధలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ప్రజలెవ్వరూ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని, మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు అనేక దుష్పరిణామాలకు గురవుతారన్నారు. చెడు సహవాసాలతో, వ్యసనాలకు యువత బానిసై, లక్ష్యంకు దూరం కావద్దన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడే యువత శారీరక రుగ్మతలకు లోనై, జ్ఞాపకశక్తి కోల్పోయి, విచక్ష ణ, విజ్ఞత కోల్పోయి, నేరాలకు పాల్పడుతూ, దురదృష్టవసాత్తు కేసుల్లో నిందితులుగా మా రుతూ, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. కావున, మత్తు పదా ర్థాల వినియోగంకు యువత దూరంగా ఉండా లని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణ, వినియోగించే వారి సమాచారాన్ని
డయల్ 100 లేదా 1972 అందించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణ కేసుల్లో ఎవరైనా యువత ఒకసారి చిక్కుకొని, అరెస్టు అయినట్లయితే, ఇక వారి భవిష్యత్తు నాశ నమైనట్లేనన్నారు. నిందితులపై నేరం రుజువు అయినట్లయితే10నం.లకు పైబడి జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. యువత చెడు మార్గంలోకి వెళ్ళ కుండా, మత్తు పదార్థా లకు బానిసలు కావద్దని విద్యార్థులకు సిఐ బంగారుపాప హితవు పలికారు.
ఈ కార్యక్రమంలో విజయనగరం మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సత్యవతిగారు, భారతీ య న్యాయ సేవా ఫౌండేషన్ నేషనల్ అడ్వైజర్ శ్రీనివాస్ సోను, సెక్రటరీ విజయకుమార్, సభ్యులు సత్యనారాయణ, కే.ఆర్.కె.రాజు,
హరికృష్ణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హరికుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

# పదోవ విడత మొబైల్ రికవరీ మేళ






**625 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 1 :** స్థానిక జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ విడత మొబైల్ రికవరీ మేళాలో భాగంగా సుమారు రూ.1.20 కోట్ల విలువైన ఆపిల్, శాంసంగ్, వివో, రెడ్మీ తదితర కంపెనీలకు చెందిన 625 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా వీటిని బాధితులకు అందించడం జరిగింది.

**మొత్తం రికవరీలలో కీలక వివరాలు:**
జిల్లాలో ఇప్పటివరకు 5,600 ఫిర్యాదులు నమోదుకాగా, గత 9 విడతల్లో 2,711 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.
ఈ 10వ విడతతో కలిపి మొత్తం 3,336 మొబైల్ ఫోన్లను (రూ.5.27 కోట్ల విలువైన) రికవరీ చేసి యజమానులకు తిరిగి అందజేయడం జరిగింది.
అనకాపల్లి జిల్లా పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుండి సైతం ఫోన్లను కనుగొని రికవరీ చేయడం జరిగింది.

**ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక కృషి :**
మొబైల్ ఫోన్లు పోయిన ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, సిబ్బందికి సూచనలు అందించడం ద్వారా రికవరీ ప్రక్రియను వేగవంతం చేశారు. ఎఫ్ఐఆర్ లేకుండా, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే మొబైల్ వివరాలను తెలియజేసి రికవరీ చేసే విధానాన్ని అమలు చేసి ప్రజలకు సౌలభ్యం కల్పించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్: https://www.ceir.gov.in లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్ 9346912007 కు %ఎఅ% పంపి వచ్చే లింకు ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు.

**ప్రజల నుంచి స్పందన :**
ఈ సందర్భంగా మొబైల్ రికవరీట్కన బాధితులు మాట్లాడుతూ నా భార్య ఉపాధి హామీ పథకం డబ్బులతో కొనిన ఫోన్ పోగొట్టుకుని బాధలో ఉన్నాను, పోలీసులు ఫోన్ దొరికిందని చెప్పగానే ఎంతో సంతోషించామని తెలిపారు. నా కూతురి ప్రాజెక్ట్ వర్క్ డేటా ఫోన్లో ఉండటంతో వైవాకు వెళ్ళలేకపోయాను, ఫోన్ దొరికినందుకు పోలీసులు చేసిన సహాయానికి కృతజ్ఞతలు" అని మరో బాధితురాలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్ లో విలువైన సమాచారాన్ని పోగొట్టుకుని బదిలీ సమయంలో ఇబ్బందులు పడ్డాను, ట్యాబ్ తిరిగి దొరికినందుకు పోలీసులు చేసిన సహాయానికి హృదయపూర్వక ధన్యవాదాలు" అని మరో బాధితురాలు తెలిపారు.

**సిబ్బందికి ప్రత్యేక అభినందనలు :**
మొబైల్ రికవరీలో కృషి చేసిన సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు మరియు ఐటి కోర్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, సైబర్ సెల్ %ఢ% సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు, ఇతర ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మణమూర్తి, లక్ష్మి, రమేష్, గఫూర్, ఐటి కోర్ ఎస్సై శ్రీ బి.సురేష్ బాబు మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం పెంచే విధంగా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ సాంకేతికతను వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.









# పెన్షన్ లు పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు









**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 1 :** వర్షం పడుతున్న లెక్క చేయకుండా పశ్చిమ నియోజకవర్గం ఏకేసీ కాలనీలో ప్రభుత్వ విప్, నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, ఆయన తనయుడు, టిడిపి యువనేత మౌర్యసింహ జీవీఎంసీ 91, 92వ వార్డుల్లో ఇందిరానగర్, లక్ష్మి నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా లక్ష్మి నగర్ ప్రాంత వాసులు పలు సమస్యలను మౌర్య సింహ దృష్టికి తీసుకురాగా తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరగా పరిష్కరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# కొత్తవలస లో పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్





**గుమ్మలక్ష్మి పురం. జులై 01.** పెన్ పవర్.గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ %ఢ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమెకు బీరుపాడు జంక్షన్ వద్ద లోవముత్తా కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి ర్యాలీగా కొత్తవలస గ్రామానికి చేరుకున్నారు ఎమ్మెల్యే కొత్తవలస గ్రామంలో గడపగడపకు వెళ్లి వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే మీకు ఏ కష్టం వచ్చిన నా ఇంటి తలుపులు ఎపుడు తెరిచేవుంటాయని. మీరు నా మీద నమ్మకంతో అత్యాధిక మెజార్టీ తో నన్ను గెలిపించారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొంటానాన్ని ఆమె మరొక్కసారి గుర్తుచేశారు. గ్రామస్తు నుంచి పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వీధి కాలువలను పరిశీలించి. వాటిపై కొన్ని సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు చెపి ఈ సమస్య వెంటనే పరిష్కారం అవ్వాలని అధికారులతో ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి,ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎమ్మార్వో శేఖర్,మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కొత్తవలస మాజీ సర్పంచ్ కడ్రక కృష్ణారావు, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్,నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,నాయకులు దాసు, ధర్మారావు,రంజిత్,అనిల్, బలరాం,జానకి,సీతారాం, రమేష్,సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలరెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతనోత్సాహం.



**గుమ్మలక్ష్మీపురం జులై 01. పెన్ పవర్.** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి రాష్ట్రవ్యాప్త పర్యటనలతో కాంగ్రెస్ పార్టీ నాయకులలోనూ,క్షేత్రస్థాయి కార్యకర్తల్లోనూ, నూతనోత్సాహం పెల్లుబుకుతోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు. ఈ మేరకు ఆయన కురుపాం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. ఇటీవల జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలలో పాల్గొని,పార్టీ అధ్యక్షురాలుగా షర్మిలరెడ్డి పార్టీ బలోపేతానికి అందించిన భవిష్యత్తు ప్రణాళిక,సూచనలతో క్రింది స్థాయి కార్యకర్తలలో సైతం ఆత్మస్థైర్యాన్ని పెంపొందింప జేసాయని పేర్కొన్నారు.

వెరసి,అన్ని వర్గాల ప్రజలలో వైఎస్ షర్మిలరెడ్డి నాయకత్వానికి మద్దతు లభ్యమవుతుందని ముఖ్యంగా మహిళలు వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన 'సంక్షేమ పాలన'మళ్లీ రావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిలరెడ్డి ఇందుకు సమర్థురాలని భావిస్తున్నారని ఆయన అన్నారు.కాగా,అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపందుకొని, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం (రాజమండ్రి) లో అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతాక బుల్లిబాబు,మన్యం డిసిసి ఇన్చార్జ్ శ్రీనివాస్ సమక్షంలో ఆమెకు ప్రత్యక్షంగా కలసి కురుపాం నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై వివరించినట్లు చిన్నారావు తెలిపారు.

# ఘనంగా జిల్లా చైర్పర్సన్ సుభద్ర జన్మదిన వేడుకలు

- సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు దేవా జన్మదినాలు ఒకేరోజు కావటంతో మిన్నంటిన సంబరాలు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 01.** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర జన్మదిన వేడుకను వైసిపి శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చైర్పర్సన్ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముంచంగిపుట్టు మండల వైసిపి కార్యాలయంలో జరిగిన చైర్పర్సన్ జన్మదిన వేడుకలో జల్లిపల్లి సుభద్ర భారీ కేక్ ను కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బా నరసింగారావు దంపతులు కేక్ ను సుభద్రను తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ముంచంగిపుట్టు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, గ్రామ వాలంటీర్ల ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు గొల్లోరీ దేవా పుట్టినరోజు అదే రోజు కావడం, ముగ్గురు వైసిపి నాయకులు ఒకే చోట చేరి జన్మదినాల కేక్ లను కట్ చేసి సంబరాలు చేసుకోవటం పండగ వాతావరణాన్ని తలపించాయి. ముగ్గురు నాయకుల జన్మదిన వేడుకలు ఘనంగా జరగడంతో వైసీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. చైర్పర్సన్ సుభద్ర కు మండల, జిల్లా స్థాయిల నుండి పుట్టినరోజు శుభాకాంక్షలు వెలువెత్తాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, జె సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, సర్పంచులు బాబురావు, గంగాధర్, నీలకంఠం, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి నేతలు మూర్తి, తిరుపతి, రాంప్రసాద్, జయదేవ్, భగత్ రామ్, సన్యాసిరావు, అర్జున్, సాదూరం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగలా స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి జయంతి





- జీ.వీ.ఎం.సీ.లోకి ,భీమిలి, ఆనందపురం, పద్మనాభం
- రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు
- అయిదు ప్రాంతాలను కలుపుతూ సర్క్యులర్ టూర్ భీమిలి ఎమ్మెల్యే గంటా

**పద్మనాభం, పెన్ పవర్ జూలై 01 :** స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారా మరాజు పుట్టిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో ఆయన 128 వ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జూలై 4 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే జయంతి ఉత్సవానికి టూరిజం మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. పాండ్రం గిలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజుతో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉండగా ప్రతి ఏటా అల్లూరి జయంతిని పండుగలా నిర్వహించామని, కూటమి ప్రభుత్వంలో దాన్ని కొనసాగించి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అల్లూరిని గౌరవించుకుంటామని వెల్లడిం చారు. అసంపూర్తిగా ఉన్న అల్లూరి మ్యూజి యం.. చెరువు సుందరీకరణ.. గ్రానైట్ బెంచీ లు.. వాకింగ్ ట్రాక్.. బుద్ధుడి విగ్రహం.. విద్యుత్ దీపాలంకరణ.. వంటి పనులు పూర్తి చేయడా నికి రూ. 2.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామన్నారు. నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టూరిజం అధికార యంత్రాంగం కాంట్రాక్టర్ కు చెప్పారని తెలిపారు. పాండ్రంగి అల్లూరి మ్యూజియం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.పొట్నూరు శ్రీకృష్ణ దేవరాయల విజయ స్థూపం..2 వ విజయరామరాజు సమాధి.గుడిలోవ రంగనా థస్వామి దేవాలయం.. అయిదు ప్రాంతాలను కలిపి ఒక సర్క్యులర్ టూర్ గా డిజైన్ చేయాల ని టూరిజం అధికారులకు సూచించారు.ఎయిర్ పోర్టు వచ్చాక శరవేగంతో అభివృద్ధి వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమిలి, ఆనందపురం పరిసర ప్రాంతాలు ఊహించని వేగంతో అభివృద్ధి చెందుతాయని గంటా చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చామని ఆయన పేర్కొన్నారు. స్కూల్ పిల్లలకు రూ.15. వేలిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒకరికి మాత్రమే ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్టు ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చామన్నారు. మంత్రి నారా లోకేష్ విశాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ.. గ్లోబల్ ఐటీ హబ్ గా తీర్చి దిద్దుతున్నారని చెప్పారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

**జీవీఎంసీలోకి భీమిలి, ఆనందపురం, పద్మనాభం**

భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదన తొందర్లోనే కార్యరూపం దాల్చనున్నట్టు చెప్పారు. అలాగే భీమిలి మెయిన్ రోడ్డు.. బీచ్ రోడ్డు.. నరసింహ స్వామి ఆలయం రోడ్డు.. విస్తరణ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. భవిష్యత్ భీమిలి అభివృద్ధిపై విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామన్నారు.

అంతకు ముందు అల్లూరి మ్యూజియాన్ని, సమీపంలో అభివృద్ధి చేయాల్సిన చెరువు ప్రాంతాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రీజనల్ డైరక్టర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్, జిల్లా టూరిజం ఆఫీసర్ మాధవి, ఎం.పి.డి.ఓ. ఎం. విజయ్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, లీలావతి, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో.కేంద్ర సంస్థలు, జీవీఎంసీ సమన్వయంతో వ్యవహరించాలి





**ప్రజారోగ్యానికి, సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తు కార్యకలాపాలు పక్కాగా చేపట్టాలి**

**జీవీఎంసీ కమిషనర్ తో కలిసి కేంద్ర సంస్థల ప్రతినిధులతో సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 01 :** పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల, ప్రజా ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాల్లో కేంద్ర యాజమాన్య సంస్థలు, జిల్లా యంత్రాంగంతో, జీవీఎంసీతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆయా సంస్థల లోపల, బయట ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రెయి న్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, జీవీఎంసీ, కేంద్ర సంస్థల మధ్య సమన్వయం కొరవడకుం డా ఉండేందుకు గాను ఇరువైపుల నుంచీ ప్రత్యేక ప్రతినిధులను నియమించుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం, కేంద్ర సంస్థలు వ్యవహరించాల్సి ఉంటుందని నిర్దేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి ఆయన కేంద్ర సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ పై, ఇతర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ నిర్దేశించారు. కేంద్ర సంస్థలు, తప్పకుండా జీవీఎంసీతో అనుసంధానమై పారి శుద్ధ్య పరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయా సంస్థల సమీపంలో, పరి ధిలో ఉన్న డ్రెయిన్ల నుంచి మురుగు నీరు సాఫీ గా వెళ్లిపోయేలా చర్యలు చేపట్టాలని సూచించా రు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ డబ్బాలు కాలువలోకి రాకుండా ముందుగానే ఎక్కడికక్కడ మెస్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా రు. ప్రధానంగా పోర్ట్, రైల్వే, గెయిల్, ఎన్.హెచ్. ఎ.ఐ., ఐవోసీఎల్, స్టీల్ ప్లాంట్, హెచ్.పి.సి.ఎల్, కోరమాండల్, గంగవరం పోర్టు పరిసరాల్లో ఉత్పన్నమవుతున్న పారిశుద్ధ్య సమస్యలపై ఇరువురూ దృష్టి సారించి శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ నిర్దేశించారు. ఆయా సంస్థల పరిధిలో ఉన్న సమస్యలను, జీవీఎంసీ వైపు నుంచి ఎదురవుతున్న సమస్యలను తెలుసు కున్న ఆయన వాటి పరిష్కారం కోసం ఇరు వర్గాల వారూ సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదించాలని సూచించారు. ఎక్కడైనా డ్రెయిన్లు, గెడ్డలు, మురుగు నీటి కాలువలు ఆక్రమణకు గురైతే గనుక యుద్ధప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెలా జాయింట్ ఇన్సెపెక్షన్ చేయాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరువురికీ సూచించారు.ఆ నాలుగు అంశాలపై ప్రధాన దృష్టి సారించాలి జీవీఎంసీ కమిషనర్

ప్రజారోగ్యం దృష్ట్యా కేంద్ర సంస్థలు ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారించాలని జీవీఎం సీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ఆయా కేంద్ర పరిశ్రమలు, సంస్థలు, యూనిట్ల పరిధిలో పక్కా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రత్యేక సిబ్బందిని నియమించుకొని ప్రక్రియను నిరంత రం కొనసాగించాలని సూచించారు. డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సరిగ్గా నిర్వ హించాలని చెప్పారు. మురుగు నీరు పారేం దుకు అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాల న్నారు. పూడిక తొలగింపు ప్రక్రియ ఎప్పటిక ప్పుడు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే పచ్చద నం పెంపుదలకు, సుందరీకరణకు అధికా ప్రాధాన్యత ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర సంస్థల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యకలాపాల నిర్వహణలో జీవీఎంసీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జీవీఎంసీ సీఎంవో నరేశ్ కుమార్, ఇతర అధికారులు, కేంద్ర సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో భక్తులు నడక మార్గంలో గిరి ప్రదక్షిణ



- గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్.



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూలై 01 :** విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరగబోవు గిరి ప్రదక్షిణ కు జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం సంయుక్తంగా భక్తుల సౌకర్యార్థం నడక మార్గంలో కావలసిన ప్రతిపాదనలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అధికారులు, సింహాచలం దేవస్థానం ఈ ఓ, కార్యనిర్వాహక ఇంజనీరు తో కలిసి లుంబిని పార్క్ బీచ్ ప్రాంతం నుండి వెంకోజి పాలెం, సీతమ్మధార, నరసింహ నగర్, మాధవధార మాధవ స్వామి దేవాలయం, నేషనల్ హైవే,ఎన్ ఎస్ టి ఎల్, లక్ష్మీ నగర్ , గోపాలపట్నం , సింహాచలం తొలి పావంచా పరిసరా ప్రాంతాలు, అడవివరం జంక్షన్, ముడసర్లోవ ,విశాలాక్షి నగర్,తెన్నేటి పార్క్ మీదుగా లుంబిని పార్క్ వరకు గిరి ప్రదక్షిణ నడక మార్గాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ విశాఖ నగరంలో జులై 9వ తేదీన అధిక సంఖ్యలో భక్తులు నడక మార్గంలో గిరి ప్రదక్షిణ లో పాల్గొంటున్నందున జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం చేపట్టవలసిన మౌలిక వసతులు ఏర్పాటు లపై అధికారులకు పలు సూచనలను చేశారు. ముఖ్యంగా లుంబిని పార్క్ బీచ్ ప్రాంతంలో స్నానపు వసతులను, మరుగుదొడ్లను ఏర్పాటుచేసి ఆ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. మార్గంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా అవసరమైన చోట రోడ్లపై బార్కెడ్లను ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులను, అవసరమగు డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని, మరీ ముఖ్యంగా నడక మార్గంలో ప్రధాన జంక్షన్ లో అధికంగా మరుగుదొడ్లను, సమృద్ధిగా నీటితో కూడిన డ్రమ్ములను, త్రాగునీటి పాయింట్లను, వైద్య శిబిరాలను,రాత్రిపూట కూడా భక్తులు నడక మార్గంలో వెళ్తున్నందున అవసరమగు చోట్ల కాంతివంతమైన లైట్లను, భక్తుల సౌకర్యార్థమై అవగాహన కొరకు సూచిత బోర్డులను, పబ్లిక్ అడ్రెస్సింగ్ మైక్ సిస్టం లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.గిరి ప్రదక్షణ నడక మార్గంలో భక్తుల సౌకర్యార్థమై నరసింహ నగర్ , ఎన్ ఎస్ టి ఎల్ నుండి లక్ష్మీ నగర్ మీదుగా గోపాలపట్నం వరకు, హనుమంతవాక జంక్షన్ వద్ద పూర్తి చేయవలసిన రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమగు విద్యుత్ స్తంభాల మార్పుకు ఏపీ ఈపీడీసీఎల్ వారితో సంప్రదించి పనులను పూర్తి చేయాలని సిసిపి ప్రభాకర్ రావు కు, ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నడక మార్గంలో పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్విరామంగా జరపాలని , అవసరమగు మరుగుదొడ్లను, వైద్య శిబిరాలను, త్రాగునీటిని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి ను కమిషనర్ ఆదేశించారు.గిరి ప్రదక్షిణ భక్తుల నడకమార్గానికి సంబంధించి జీవీఎంసీ అవసరమగు చోట్ల మౌలిక సదుపాయాలను ఏర్పాటును చేస్తుందని, మిగిలిన అవసరమగు సదుపాయాలను, ఏర్పాట్లను సింహాచలం దేవస్థానం ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి జీవీఎంసీ అధికారుల సమన్వయం తో ప్రణాళికలను, ప్రతిపాదనలను చేపట్టాలని సింహాచలం దేవస్థానం ఆలయ కార్యనిర్వాహ ణాధికారి వి. త్రినాధరావుకు , కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ్.వి.రమణకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కె. శివప్ర సాద్, బి. రాము, బి. హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు పి వి వి సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్ , కె.శ్రీనివాసరావు, సిపి మీనా కుమారి, డిసిపిలు ,ఎసిపిలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# జీకే వీధిలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు జన్మదిన వేడుకలు

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జూలై 1:** పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు 41వ పుట్టినరోజు వేడుకలు జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలను మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జీకే వీధి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, దామనపల్లి సర్పంచ్, అల్లూరి జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ, జీకే వీధి వైస్ ఎంపీపీ లోత దేముడు, జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, జీకే వీధి మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, కో ఆపరేటివ్ సభ్యులు షేక్ దావీదు తదితరులు పాల్గొన్నారు.అలాగే, పార్టీ సీనియర్ నాయకులు వంతల చంటిబాబు, కంకిపాటి నారాయణ, బోయిన వెంకట్, కొర్ర కృపా, కొర్ర రాంబాబు, గెమ్మెల రాంబాబు ఇతర నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెన్షన్ పంపిణీ చేసిన దాడి రత్నాకర్





**అనకాపల్లి, పెనపవర్, జులై 1:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ప్రతినెల 1వ తారీఖున వృద్ధులకు అందించే పెన్షన్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ప్రారంభించి,సచివాలయ సిబ్బందితో, కార్యకర్తలతో కలిసి అనకాపల్లి ఎర్ర వారి వీధి, పిల్ల వారి వీధి, నెయ్యల వీధిలో ఇంటింటికి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక సంవత్సర కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, తల్లికి వందనం, వృద్ధులకు పెన్షన్ 4000, ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం, అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే భోజన వసతి కల్పించడం ఇదే కాకుండా అన్న క్యాంటీన్లను ప్రతి జిల్లాలోనూ రూరల్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తూ ఉండడం మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక విప్లవాత్మకైనా మార్పులను తీసుకువస్తున్నారని మరియు రాష్ట్రానికి బహులు జాతి కంపెనీల నుండి పెట్టుబడులను రప్పించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ సుపరిపరిపాలన ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్, పిల్లా తారకేసు, ఎండపెల్లి మోహన్ బ్రహ్మాజీ,ఆడా రవికుమార్, కాండ్రేగుల జగదీష్, బోడి వెంకట్రావు,కోడూరి త్రినాథ్, ఎర్ర హేమంత్, బత్తుల శీను, బాలు, గురాజీ, ఎర్ర సత్యనారాయణ, సంతోష్, ఎక్కల నాగమణి, బుచ్చిరాజు, గణపతి, లోవరాజు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా పంపిణీ

- 1 వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులం దరికీ అందించాలి.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.





**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జూలై 01 :** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులందరికీ ఒకటవ తేదీనే అందించే ప్రక్రియను పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించా రు.మంగళవారం ఆయన జోన్ 3, 18 వార్డులో ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందించారు.

ముందుగా జీవీఎంసీ కమిషనర్ ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగురాలైన చిడతా దాసమ్మకు 6 వేల రూపాయలను అందించి ,సమీపంలోనున్న దౌలపిల్లి నాగరత్నం, రాగతి చిట్టి అనే వితంతు మహిళలకు వితంతువు పింఛన్లను ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున స్వయంగా కమిషనర్ అందించారు. అందరికీ ఒకటవ తేదీనే పింఛన్లను అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ రాగతి చిట్టి అనే వితంతు మహిళతో మాట్లాడుతూ , ప్రతినెల అందుతున్న పింఛనుతో ఏం చేస్తున్నారని, అలాగే కుటుంబ సభ్యులు ఎంతమంది ఏం చదువుతున్నారని అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందించిన పింఛనును కుటుంబ అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని ఆమెకు సూచించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న సచివాలయ వార్డు కార్యదర్శులు, ఉద్యోగులు ఒకటవ తేదీ నాడే పింఛన్లను అందించే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని యూసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం సత్యవేణిని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం ఫిషర్ మాన్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పరిశీలించి, నిత్యం ఇంటింటి నుండి వ్యర్ధాల సేకరణ జరగాలని, అపరిశుభ్ర ప్రదేశాల్లో వ్యర్ధాలు ఉన్న ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని , వ్యర్ధాలను సేకరించే వాహనాలు రాకపోకలు వివరాలను గమనించి వీధులలో, వార్డులలో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టేలా విధులు నిర్వహించాలని, రోడ్లపై నిర్మాణ కట్టడాల వ్యర్ధాలను గమనించి వారి నుండి అపరాధ రుసుమును వసూలు చేయాలని సహాయక వైద్యాధికారి బి.ప్రసాదరావు ను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే.శివప్రసాద్, ఏపీడి రాము, సానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయితీలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో పాపారావుతో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శానిటేషన్ పనులను పరిశీలించారు. ఎస్ డబ్ల్యూ పిసిలో వర్మీ కంపోస్ట్ ఏర్పాటు చేయడం కొరకు పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి ఎరువు తయారీ కోసం ఉపయోగించాలని సూచించారు. వర్షాకాలం కారణంగా వరద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అనారోగ్య సమస్యలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎం శ్రీదేవి సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు అభినందనలు : అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి, పెన్ పవర్, జులై 1:**బి.జె.పి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పి.వి.ఎన్. మాదవ్ కు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష శు భాకాంక్షలు తెలియజేశారు.

మంగళవారం విజయవాడ కేంద్రంగా సంఘటన్ పర్వ్ కార్యక్రమంలో సీ.ఎం రమేష్ మాట్లాడుతూ మాధవ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో ఉన్న నాయకుడి గా శాసన మండలి సభ్యుడిగా పలు ప్రజా సమస్యలపై, యువత, నిరుద్యోగులకు సంబంధించిన అనేక అంశాలను చట్టసభలో ప్రస్తావించారు అన్నారు.చిన్న కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు మాధవ్ ప్రయాణం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు.గ్రామాల్లో ఉన్న బిజెపి కార్యకర్తలను సైతం పేరు పెట్టి పిలిచే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఏకపక్షంగా భారతీయ జనతా పార్టీ సంపూర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు సముచిత స్థానం దక్కేలా మాధవ్ చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయి నుండి పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు.పివిఎన్ మాధవ్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త ప్రత్యేకంగా గౌరవం లభిస్తుందని మాధవ్ నియామకంతో రాష్ట్ర బీజేపీలో నూతన ఉత్సాహం నెలకొంది అని తెలియజేసారు.జాతీయవాద దృక్పథం కలిగిన మాదవ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తారని ఆకాంక్షించారు.

## డాక్టర్ వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకల్లో జీకే వీధి చింతపల్లి జనసేన నాయకులు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై1:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడెం కొత్త వీధి, చింతపల్లి మండలాల జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఆయనను సన్మానించారు. జనసేన పార్టీ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్రె వీర వెంకట్ ఆధ్వర్యంలో డాక్టర్ వంపూరు గంగులయ్యకు దుస్సాల్వను కప్పి ఘనంగా సన్మానించి, మెమొంటోలు బహుకరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు శుభకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ పరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉల్లి సీతారాం, గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు, సుర్ల వీరేంద్ర, ఉల్లం ఈశ్వరరావు, కూడా రామకృష్ణ, గాజుల శ్రీను, చిన్న, జయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఏ రహిమాన్ పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్తాగత ఎన్నికల కమిటీల ఏర్పాటు



**పెన్ పవర్: జి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా జులై (1)** జి.మాడుగుల మండలం కిల్లం కోట. బీరం. నుర్మతి.బొయితలి పంచాయతీలలో అధ్యక్షులు కార్యదర్శులు కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని జి.మాడుగుల మండల పర్యవేక్షకులు ఎస్ ఏ రహిమాన్ సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో జి.మాడుగుల ఎం.పీ.పీ ఎల్. అప్పలరాజు. రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్. చిట్టిబాబు. మండల అధ్యక్షులు వి. కొండలరావు. పార్టీ ప్రధాన కార్యదర్శి. కే. కళ్యాణ్ ఎం. రామరాజు. అలాగే కే.పిన్నయ్య ఎం. బాలయ్య దొర ఎం. నారాయణరాజు. ఆర్.కొండబాబు గిరి. శేఖర్.వెంకటరమణ. కొండలరావు. సత్యనారాయణ. నాగరాజు. మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వర్షాలతో తడిసి ముద్దైన విశాఖపట్నం -స్తంభించిన జనజీవనం







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ - విశాఖపట్నం, జూలై 1:**గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో విశాఖపట్నం నగరం తడిసి ముద్దయింది. నగర వీధుల్లో నీరు నిలిచిపోవడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలలో వర్షాలు తీవ్ర అంతరాయాన్ని కలిగించాయి.

రాజధాని ప్రతిభావంతమైన కార్మిక వర్గం రోజువారీ కూలీ పనులు లేక ఇళ్లకు పరిమితమయ్యారు. వర్షాల కారణంగా రోడ్లపై జనాలు కనపడకుండా పోయారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షపు మధ్య ప్రయాణం చేయలేక విసిగిపోయారు. ప్రజా రవాణా వ్యవస్థలోనూ అంతరాయాలు ఏర్పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో బస్సులు ఆలస్యంగా రాగా, కొన్ని సర్వీసులు పూర్తిగా నిలిపివేయబడ్డాయి.

నగరంలోని పాత పట్టణ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు లోపలికి ప్రవేశించి స్థానికుల జీవన విధానాన్ని అతలాకుతలం చేసింది. చిన్న వాణిజ్య దుకాణాలు, రోడ్డుపై వ్యాపారాలు పూర్తిగా ముసురిపోయాయి. ఉదయం నుండి సాయంత్రం వరకూ వాన ధారాళంగా కురవడం వల్ల ప్రజలు ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది.

ఇదిలా ఉంటే, వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం రానున్న 24 గంటల్లో తేలికపాటి వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. తుపానుల ప్రభావం లేకపోయినా, దక్షిణ మధ్యబంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తేమతో కూడిన గాలులు ఆంధ్రా తీరాన్ని తాకుతున్నాయి. దీంతో తూర్పు గాలులు వర్షాల వానను తెచ్చిపెడుతున్నాయని అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితుల మధ్య మున్సిపల్ సిబ్బంది కాస్త కలియదిరిగినా, నిరంతర వర్షాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ తేలిపోతోంది. ప్రజలు అవసరాల కోసం బయటకు వెళ్లకూడదని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



వర్షం... జీవనానికి ప్రాణవాయువు అయినా, బలహీన నగర వసతి వ్యవస్థపై వరుణదేవుడి కోపం తిరుగులేని దెబ్బే అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ పాండురంగ స్వామి

- కూటమి ప్రాంతంలోనే పింఛనుదారులకు న్యాయం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 01.**మండలంలోగల దారెలా పంచాయతీ, మాలిపుట్ గ్రామంలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పింఛను దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలోనే పింఛను దారులకు న్యాయం జరుగుతుందని, ఇదే వారికి నిజమైన పండగ అని అన్నారు. నెల మొదటి రోజే వృద్ధులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ప్రతి ఒక్కరికి పింఛను అందుతుందని, కూటమి ప్రభుత్వంలో సెలవు రోజు కూడ పింఛన్ల పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి, హార్టికల్చర్ అసిస్టెంట్ చందు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను ఇంటింటా ఎండగడుదాం

- మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి
- గుంతకల్లులో -రీకాలింగ్ బాబూస్ మేనిఫెస్టో- పై సమావేశం

**అనంతపురం:పెనపవర్, జులై 1** చంద్రబాబు ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మోసాలను ఇంటింటా పర్యటించి ఎండగడుదామని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గుంతకల్లు నియోజకవర్గంలో రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా -బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ- క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి, పార్లమెంటు పరిశీలకులు బి.నరేష్ కుమార్ రెడ్డి, శింగనమల సమన్వయకర్త డాక్టర్ శైలజ్ నాథ్, జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్రస్థాయి అనుబంధ విభాగాల యందు వివిధ హోదాలలో ఉన్నవారు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కార్మికులనూ వదిలిపెట్టడం లేదు

- ఫిట్నెస్ ను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం ఉపసంహరించాలి
- కార్మిక సంఘాల జె ఏ సి నిరసన ప్రదర్శనలో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం ::పెనపవర్, జులై 1** కూటమి ప్రభుత్వం కార్మికులనూ వదిలిపెట్టడం లేదని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు. పిట్నెస్ ను (బ్రేక్) ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం తక్షణమే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా వాహనాల ఫిట్నెస్ ను (బ్రేక్) రవాణా శాఖ అధికారుల నుండి ప్రైవేట్ సంస్థలకి కూటమి ప్రభుత్వం అప్పజెప్పడాన్ని నిరసిస్తూ వివిధ రవాణా వాహన కార్మిక సంఘాల ప్రతినిధుల జె ఏ సి కన్వీనర్స్ వాసంశెట్టి గంగాధరరావు, బాక్స్ ప్రసాద్ తదితరుల ఆధ్వర్యాన రాజానగరం ఏ టి ఎస్ దగ్గర సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్ పాల్గొన్నారు. స్థానిక హైటెక్ బస్ షెల్టర్ నుంచి ఆటోల్లో ఊరేగింపుగా రాజానగరం ఏ టి ఎస్ సెంటర్ కి చేరుకొని నిరసన తెలిపారు. రవాణా శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసారు.

ఈసందర్బంగా కార్మికులను ఉద్దేశించి మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ..ఈ నిరసన కార్యక్రమానికి వచ్చిన ఆటోలు, మినీ వ్యాన్లు, కార్లు, లారీల యజమానులు, కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. నిరసనకు 200మంది కంటే ఎక్కువ వస్తే కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించడం ద్వారా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. పేదలు, కార్మికులు తమ ఇబ్బందులపై నిరసన తెలిపే హక్కుని కూడా కూటమి ప్రభుత్వం హరించేస్తోందని భరత్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ బిల్లులు తారెత్తిపోతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో 600,700 బిల్లులు కట్టేవాళ్ళు ఇప్పుడు 1500 నుంచి 3000రూపాయల వరకు కట్టాల్సియాన్ దుస్థితి కూటమి ప్రభుత్వంలో దాపురించిందని భరత్ పేర్కొన్నారు. ఇంకా నాలుగేళ్ళ సమయం ఉందికదా అని ఏదోరకంగా దోచే కార్యక్రమాన్ని చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని నమ్మబలికారని, దీనర్ధం పేద మధ్యతరగతి ప్రజలను పీల్చి పిప్పి చేయడమా అని భరత్ నిలదీసారు.

రైతుల పరిస్థితి కూడా ఈ ప్రభుత్వంలో బాగోలేదని, చిత్తూరు జిల్లాలో తోటాపురి రకం మామిడిపళ్ళు కిలో 15నుంచి 18రూపాయలకు జగన్ ప్రభుత్వంలో రేటు వచ్చేదని, ఇప్పుడు కేవలం మూడు రూపాయల రేటు మాత్రమే వస్తోందని భరత్ ప్రస్తావించారు. పుగాకు, ధాన్యం, మిర్చి, పసుపు, ఆక్వా ఇలా అన్ని రకాల రైతులు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రైతు ఘోష వస్తే , ఆ ప్రభుత్వాలు నిలబడబోవన్నారు. ఇక ఏ రోజు కూలితో ఆరోజు గడిపే ఆటో, వ్యాన్, కారు, లారీ డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేసేలా ప్రభుత్వం వ్యవహరించడం దారుణామన్నారు. కేంద్రం తీసుకున్న ఫిట్ నెస్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఏ రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని భరత్ అన్నారు. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ లలో అమలుచేస్తే, కార్మికుల నుంచి వ్యతిరేకత రావడంతో కర్ణాటక, రాజస్థాన్ ప్రభుత్వాలు అమలు నిలిపివేశాయన్నారు. ఇక గుజరాత్ లో అయితే పాత , కొత్త విధానాల్లో ఏదైనా అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. మరి ఏపీలో కూటమి ప్రభుత్వం మాత్రం కార్మిక లోకాన్ని ఇబ్బంది పెట్టేలా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం తగదని భరత్ పేర్కొన్నారు. ఏపీలో ఏమిచేసినా ప్రజలు ఎవరూ మాట్లాడారన్న ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు.

కార్మికులు ఏమిచేయలేరన్న ఉద్దేశ్యంతో ఫిట్ నెస్ ప్రయివేటీకరణ ఏకంగా 20,30ఏళ్లకు రాసి ఇచ్చేసారని భరత్ విమర్శించారు. ప్రపంచ బ్యాంకు నుంచి వివిధ సంస్థల నుంచి అప్పులు తీసుకు రావడానికే ఇలా దీర్ఘకాలానికి లీజులు రాస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వా మ్యంలో నిరసన తెలిపే హక్కు ఉందన్నారు. ఫిట్ నెస్ వ్యవహారంపై కార్మికుల నిరసన సెగ ప్రభుత్వానికి తగలాలంటే వేలసంఖ్యలో కార్మికులు రోడ్డెక్కుతారని, అప్పుడు ప్రభుత్వాలు దిగి వస్తాయని అన్నారు. ఇప్పుడు తక్కువమందితో నిరసన తెలుపుతున్నారని దీని ప్రభుత్వం గుర్తించి, కార్మికుల న్యాయమైన కోర్కె తీర్చాలని లేకుంటే భవిష్యత్తులో చేపట్టే ఆందోళనలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొనాలని భరత్ కోరారు. కార్మిక జె ఏ సి ఏ నిర్ణయం తీసుకున్నాసరే వైసిపి సంపూర్ణ మద్దతు ఇస్తుందని, జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని భరత్ అన్నారు.

ఇప్పటికే ఫిట్ నెస్ ప్రయివేటీకరణ వంటి నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు విధానం అమల్లోకి వస్తే ఇంకెన్ని ఇబ్బందులు వస్తాయోనని భరత్ పేర్కొన్నారు. దీనిపై జె ఏ సి ఆలోచన చేసి కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సాయం ఇచ్చేదని ఇప్పుడు అదీ ఇవ్వడం లేదని ఆయన గుర్తుచేసారు. జగన్ హయాంలో 10లక్షల కోట్లు అప్పు చేసేశారని నోటికొచ్చినట్లు కూటమి నాయకులు మాట్లాడారని, అయితే 2014నుంచి 2024వరకు చూసుకుంటే ఏడు లక్షల 50వేల కోట్లు అప్పు తేలిందని ఇందులో , 2019వరకు చంద్రబాబు హయాంలో రెండు లక్షల 70వేల కోట్లు, జగన్ హయాంలో మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసినట్లు, ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం లక్షా 60వేలకోట్ల అప్పు చేసారని ఇదంతా అసెంబ్లీ వేదికగా ఆర్ధికమంత్రి నివేదిక స్పష్టం చేసిందని భరత్ వివరించారు. నిజానికి జగన్ హయాంలో అప్పులు చేసినా ఏడాదికి 70,80వేలకోట్లు వివిధ పథకాల రూపేణా ప్రజలు ఖాతాల్లోకి డబ్బులు పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ఒక లక్ష 60వేల కోట్ల రూపాయల అప్పు ఎలా అయిందని భరత్ ప్రశ్నించారు. ఈ సొమ్ముతో ఏంచేసారో, ఎవరెవరి జేబుల్లోకి వెళ్ళాయో ఆ భగవంతుడికే తెలియాలన్నారు. బాబు స్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ అని ఎన్నికల్లో చెప్పారని ఇప్పుడు ఎవరికీ భవిషత్తు లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కార్మిక లోక జాగృతితో ఆలోచన చేసి, ఏ ప్రభుత్వం మంచి చేసిందో తెలుసుకోవాలన్నారు. కార్మికులు కలసికట్టుగా చేసే పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని భరత్ ప్రకటించారు.

# జీకే వీధిలో డాక్టర్ గంగులయ్య జన్మదిన వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 1:**పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగు లయ్య పుట్టిన రోజు సందర్భంగా జీకే వీధి మండలంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్దార్థ మార్క్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్ గడుతురి పరమేశ్ , గెమ్మెలి నర్సింగ్ , నగేష్ కూటమి సభ్యులు అల్లూరి జిల్లా మహిళా యువజన అధ్యక్షురాలు ముక్కలీ కళ్యాణి, టీడీపీ సీనియర్ నాయకులు ముక్కలీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.వారు స్థానిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి బిస్కెట్లు, చాక్లెట్లు పంచుతూ పుట్టిన రోజు వేడుకను ఆనందంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్దార్థ మార్క్ మాట్లాడుతూ, "జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఏజెన్సీ ప్రాంతంలో గంగు లయ్య పార్టీకి మూలస్తంభంగా నిలిచి పార్టీ బలోపేతానికి తన జీవితాన్ని అర్పించారు. ఆయన నిజాయితీకి, కృషికి ప్రతి జనసైనికుడు మద్దతుగా ఉండి, పార్టీని ముందుకు తీసుకెళ్లడం సంతోషకరం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కూటమి సభ్యులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను మరింత జ్ఞాపకాలుగా మార్చారు.

# అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లును పూర్తి చేయాలి





**మాడుగుల, పెనపవర్, జులై 1:**అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లును వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం చెల్లించ వలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు శుక్రవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు.వి,మాడుగుల నియోజకవర్గంలో శంకరం పంచాయతీలో తాడివలస గోప్పూరు రాజాంపేట వెలంపాడు కోత్తవలస రావిపాలెం మామిడి పాలెం గ్రామాలకు అసెంబ్లీ ఎన్నికల ముందు 9,20 కోట్లుతో నాటి ప్రభుత్వ రోడ్లు బ్రిడ్జి లు మంజూరు చేయడం జరిందన్నారు కాంట్రాక్టర్లు పనులు ప్రారంబించి ఎర్త్ వర్క్ లు కోన్ని బ్రిడ్జి పనులు చేసారని తెలిపారు, కాంట్రాక్టుర్లుకు బిల్లులు చేల్లించక పోవడంతో ఏడుగ్రామాలకు చేందిన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోవడం జరిందన్నారు,వాలాబు పంచాయతీలో పూలగరువు,రామాన్నపాలెం, బుచ్చంపాలెం,బోడ్డగుమ్మి,కోనాం, కోడాపల్లి,బొర్రచింత, తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 12 కోట్లు రూపాయలతో రోడ్లు పనులు చేస్తే కేవలం 40 లక్షలురూపాయలు మంజూరు చేసారని అన్నారు.ఈపనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.

వీరబద్రిపేటకు 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు అయిన ఎర్త్ వర్క్ చేసిన అసంపూర్తిగా రోడ్డు నిలిచి పోయిందని అన్నారు.నేరెళ్ళపూడి,బోడిగరువు,మదనగరువు గ్రామాలకు 1,90 కోట్లు తో మంజూరు అయిన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోవడం జరిందన్నారు.ప్రస్తుతం వర్ష కాలం రావడంతో గిరిజనులు ముసలి వారు చిన్న పిల్లలు నిత్యవసర వస్తువులు 104,108 వంటి వాహనాలు వెళ్ళక పోవడంతో గర్బిని స్త్రిలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.యోగా పేరు చేప్పి 340 కోట్లు ఖర్చు చేసి 25వేలమంది గిరిజన విద్యార్థులు చేత ప్రత్యేక యోగా నిర్వహించి వరల్డ్ రీకార్డు సాదించామని చేప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు సమస్యలు విస్మరించడం,దుర్మార్గమన్నారు ఈపరిస్థితి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉందన్నారు 168 కిలోమీటర్ల పొడవున 1,364 రోడ్లు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని,వీటికి రూ.153 కోట్లు కాంట్రాక్టర్లు ఖర్చు చేసారని తెలిపారు,ఇంత వరకు రూ.11,50 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయని అన్నారు.ఇంకా రూ.142 కోట్లు భకాయిలు చేల్లించవలసి ఉందన్నారు,కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తరువాత గత ఏడాది నవంబరు నుంచి పెద్ద ఎత్తున సిమెంట్, తారు రోడ్లు నిర్మాణ పనులు మొదల య్యాయని అన్నారు.ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిదులు కింద 189 కిలోమీ టర్ల పొడువు గల 1,734 రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు పల్లె పండుగ పేరుతో ఎమ్మేల్యే లు మంత్రులు ఇష్టానుసారంగా ప్రారంభోత్సవాలు చేసారని తెలిపారు. ఉపాధి హామీ పథకం కాబట్టి బిల్లులు త్వరగా బిల్లులు మంజూరు అవుతాయన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పోటీ పడి గ్రామాల్లో పనులు చేసెసారని తెలిపారు.ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి జిల్లాలో 166 కిలోమీటర్ల పరిధిలో 1,354 రోడ్డు నిర్మాణ పనులు పూర్తియ్యాయని తెలిపారు. వీటికి సంబంధించి రూ.153 కోట్లు విడుదల చేయాలంటూ ఉపాధి హామీ పథకం వెబ్సైట్లో బిల్లులు అప్లోడ్ చేశారని అన్నారు.మార్చి నెలాఖరునాటికి నిధులు విడుదల అవుతాయని భావించిన కాంట్రాక్టర్లుకు.ఇంతవరకు రూ.11 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇంకా రూ.142 కోట్లు చెల్లింపులకు నోచు కోలెదన్నారు. దీంతో మిగిలిన రోడ్ల పనుల్లో కొన్ని ఆగిపోయాయని తెలిపారు.మరి కొన్ని పనులు సగం మద్యలో నిలిచి పొయాయని తెలిపారు.కాంట్రాక్టర్లు దగ్గర డబ్బులు లేక పనులు పూర్తి చేసేందుకు ఆసక్తి చూపడం లేదున్నారు.ఈ ప్రభావం మాడుగుల నియోజకవర్గంమీద పడిందన్నారు.దింతో నియోజకవర్గంలో గిరిజన గ్రామాల్లో రోడ్లు నిలిచి పోయాయని,రాష్ట్రంలో ప్రభుత్వ మారినప్పటినుండి ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు కూలిలకు సైతం సక్రమంగా బిల్లులు రాకపోవడం అన్యాయ మన్నారు.అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు ముఖం చాటేస్తు న్నారని అన్నారు.పల్లె పండుగ పేరు చేప్పి రోడ్లు ప్రాంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేలు మంత్రులు భకాయిలు చేల్లింపులు లకు ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలని వెంటనే అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లును పూర్తి చేసి గిరిజనులు కష్టాలు తీర్చాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# యువతకు చంద్రబాబు మళ్ళీ వెన్నుపోటు

- వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఫైర్
- నిరుద్యోగ భృతి తక్షణం అమలు చేయాలి
- గతేడాది బకాయిలు రూ. 56వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి
- వైయస్ఆర్‌సీపీ పాలనలో 40 లక్షల మంది యువతకు ఉపాధి
- పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**తాడేపల్లి: పెనపవర్, జులై 1**అధికారం కోసం ప్రతిసారీ యువతను నమ్మించి మోసం చేయడం అలవాటుగా చేసుకున్న చంద్రబాబు మరోసారి తన నిజస్వరూపాన్ని ప్రదర్శించారని వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి భృతి అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు ఏదని ప్రశ్నించారు. చివరికి మెగా డీఎస్సీ అంటూ సీఎంగా చంద్రబాబు చేసిన తొలి సంతకానికే ఏడాది కాలంగా విలువలేని దారుణమైన పాలన ఏపీలో జరుగుతోందని ధ్వజమెత్తారు. కూటమి చేస్తున్న మోసాలపై యువత తీవ్ర ఆగ్రహంతో ఉందని, తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..

వైయస్ఆర్‌సీపీ యువజన విభాగంతో ఈ రోజు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలపై గొంతెత్తాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలతో వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంది. వైయస్ జగన్‌ని సీఎం చేసే దాకా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం. ప్రభుత్వం మెడలు వంచి సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యేలా చూస్తాం. వైయస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రానికి మంచి రోజులొస్తాయి. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ఆయన సీఎం కావాలి. ప్రభుత్వం కుట్రలు చేయడం మాని ఇకనైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రయత్నం చేయాలి.

### నిరుద్యోగులను దగా చేస్తున్న ప్రభుత్వమిది

వైయస్ఆర్‌సీపీ పాలనలో వైయస్ జగన్ ప్రకటించిన టీచర్ పోస్టులను భర్తీ చేస్తానంటూ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. ఏడాది పూర్తయినా దానికి దిక్కుమొక్కు లేకుండా చేశాడు. 2014లో నిరుద్యోగ యువతకు నెలకు రూ. 2వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిన చంద్రబాబు, 2024 లోనూ నెలకు రూ.3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు. చంద్రబాబుకు వంతపాడే ఈనాడు పత్రిక లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 1.56 కోట్ల మంది నిరుద్యోగ యువత ఉంటే గత ఏడాది వారందరికీ ఒక్కొక్కరికి రూ. 36 వేలు చొప్పున చంద్రబాబు బకాయి పడ్డాడు. ఒక్క నిరుద్యోగ భృతి పేరుతోనే రూ.56 వేల కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం బకాయిపడింది.

### కొత్త ఉద్యోగాల భర్తీ లేదు... ఉన్న ఉద్యోగాల తొలగింపు

కూటమి మేనిఫెస్టోలో ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పారు. ఉద్యోగాలు వచ్చే వరకు నెలకు రూ. 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. ఏడాది గడిచినా రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఎన్నికల్లో ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పేరుతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు సంతకాలు చేసిన బాండ్లు పంపిణీ చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా ఒక్కో వ్యవస్థనూ ఎత్తివేస్తూ ఉన్న ఉద్యోగాలనే తీసేస్తున్నారు. వలంటీర్ల గౌరవం వేతనం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతామని చెప్పిన ఈ కూటమి పెద్దలు, చివరికి వారిని రోడ్డుపాలు చేశారు. గ్రామ వార్డు సచివాలయాల్లో 33 వేల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా రేషనలైజేషన్ పేరుతో ఉన్న ఉద్యోగులే ఎక్కువని తేల్చేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనాలను తీసేసి 15 వేల మందిని ఉద్యోగాల్లో నుంచి తొలగించారు. ప్రభుత్వం నిర్వహించే మద్యం దుకాణాల్లో పనిచేసే 18 వేల మంది ఉద్యోగులను తొలగించారు. ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్లో 2 వేల మంది ఉద్యోగులను తొలగించారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా దాదాపు 15 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని తొలగించి దాదాపు 2,360 మందికి ఉపాధి లేకుండా చేశారు. ఏపీఎండీసీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసే దాదాపు 400 మంది ఉద్యోగులను, ఉద్యోగుల జీతాన్ని దళారులు దోచుకోకుండా కోతల్లేకుండా శాశ్వత ఉద్యోగులకు దక్కే అన్ని సౌకర్యాలు కల్పించిన ఆప్కాస్ అనే వ్యవస్థను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోంది.

### వైయస్ జగన్ పాలనలో 6.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

వైయస్ జగన్ అయిదేళ్ళ పాలనలో యువతకు అండగా నిలిచారు. ఉద్యోగాల భర్తీ నుంచి, ఉపాధి కల్పన వరకు చక్కని ప్రణాళికతో పాలనను సాగించారు.

పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే గ్రామ సచివాలయాలను ప్రారంభించారు. ఒకేసారి దాదాపు 1.36 లక్షల మంది సచివాలయ శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేశారు. 2.60 లక్షల మంది వలంటీర్లను నియమించి సంక్షేమ పథకాలను ఇంటికే అందించారు. ఐదేళ్ల వైయస్ఆర్‌సీపీ పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 6.30 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఐదేళ్లలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో దాదాపు 48 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి. ఏపీయస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యకు ఎండ్ కార్డ్ వేశారు. ఎంఎస్ఎంఈల ద్వారా 33,82,242 మందికి ఉపాధి లభించింది. వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కలిపి 40 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించినట్టు సోషియో ఎకనమిక్ సర్వే రిపోర్టులో పొందుపర్చడం జరిగింది.

